


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 322 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/మంగళవారం - 28 - జులై - 2026
Published From Kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## ఆసుపత్రి నుంచి సోనమ్ వాంగ్‌చుక్ డిశ్చార్జ్.. నేరుగా అక్కడకు..

గురుగ్రామ్: పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ సోమవారం గురుగ్రామ్‌లోని మెదాంతా




ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆయన 6 రోజుల పాటు అక్కడ చికిత్స పొందారు. మెదాంతా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వెంటనే సోనమ్ వాంగ్‌చుక్ తన భార్య గీతాంజలి ఆంగ్మోతో కలిసి రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీకి కృతజ్ఞత చెప్పేందుకే వచ్చానని వాంగ్‌చుక్ అన్నారు.

## చంద్రుడి గుంతల వెనుక అసలు కథ ఇదే..
## కొత్త అధ్యయనంలో ఆసక్తికర విషయాలు




- చంద్రుడి గుంతలపై కొత్త అధ్యయనం
- చాంగ్‌ఈ-6 నమూనాల విశ్లేషణ
- గ్రహశకలాలు ఢీకొనడం క్రమంగా తగ్గినట్లు గుర్తింపు
- 'లేట్ హెవీ బాంబార్డ్‌మెంట్' సిద్ధాంతానికి సవాల్
- చంద్రుణ్ని 'టైమ్ క్యాప్సూల్'గా పేర్కొన్న శాస్త్రవేత్తలు
- భూమిపై జీవం ఆవిర్భావంపై కొత్త ఆధారాలకు ఆశ

## లాఠీచార్జ్ ఎలా చేస్తారు?.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: విద్యార్థుల ఆందోళనలు, పోలీసుల చర్యలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా




సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనలను సాకుగా చూపుతూ పోలీసులు మితిమీరిన బలప్రయోగాన్ని సమర్థించలేరని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.




## రేవంత్ రెడ్డి 21 ఏళ్ల వయసు ప్రతిపాదన.. తెలంగాణ బీజేపీ చీఫ్ తీవ్ర ఆగ్రహం

- చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 21కి తగ్గించాలన్న సీఎం
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ ఎత్తుగడ అని రామచందర్ రావు ఆరోపణ
- దమ్ముంటే ఖర్గేను తప్పించి యువనేతకు పగ్గాలు ఇవ్వాలని సవాల్

## హైకోర్టు సంచలన నిర్ణయం..
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

- ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
- చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు
- లోతుకుంట భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
- 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
- బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్




హైదరాబాద్, : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయన స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..
# యశోదా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్!




- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి
- అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు
- మెదడు పనితీరు సాధారణ స్థితికి రావాల్సి ఉందన్న వైద్యులు

హైదరాబాద్ : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే ఉండి వైద్యులను అడిగి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని కేసీఆర్ కు వైద్యులు వివరించారు. ఆయన అవయవాలన్నీ సరిగ్గా పనిచేస్తున్నాయని, మెదడు పనితీరు సాధారణ స్థితికి రావలసి ఉందని, దీనిపై స్పష్టత రావడానికి మరో 48 గంటల సమయం పడుతుందని తెలిపారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత ఖర్చయినా సరే మెరుగైన వైద్యం అందించి పూర్తి కోలుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల కృషి, దైవానుగ్రహం, ప్రజల ప్రార్థనలతో ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఏం చేస్తారో ఏమో తెలీదు.. మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మాత్రం కాపాడండి" అని వైద్యులకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

## కేసులు ఎత్తివేయకుంటే..
## - కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

- ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని సీజేపీ ఆరోపణ
- ఢిల్లీ వెలుపల నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్
- అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలన్న కాక్రోచ్ జనతా పార్టీ
- హామీలు అమలు చేయకుంటే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరిక

ఢిల్లీ,: నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన







## 'హైకోర్టు తీర్పు సీఎం రేవంత్‌కు చెంప దెబ్బ'

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు: కిషన్ రెడ్డి




- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు

హైదరాబాద్, : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థను తీవ్రంగా మోసం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు.

## సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ.. కరూర్ బాధితుల నియామకాలు రద్దు




- తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చే జీవోను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు
- ఈ నియామకాలు రాజ్యాంగంలోని సమానత్వ, సమాన అవకాశాల హక్కులకు విరుద్ధమని వ్యాఖ్య
- ప్రభుత్వ ఉద్యోగాలను విషాదాలకు పరిహారంగా ఇవ్వలేమన్న కోర్టు

# రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...
# ఇక ఫలితాలపై దృష్టి సారించాలి: మంత్రి నారా లోకేశ్

- పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ
- మీకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారని విద్యార్థులతో వ్యాఖ్య
- మౌలిక వసతులున్నా అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉండటంపై అసంతృప్తి
- విద్యా సంస్కరణలు పూర్తయ్యాయని, ఇక ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాకానుకలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న వైనం




అమరావతి,: రాష్ట్రంలో విద్యా రంగంలో సంస్కరణల పర్వం ముగిసిందని, ఇకపై కేవలం ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు మంచి మార్కులు రాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన పనితీరుకు మార్కులు తగ్గిస్తారని, కాబట్టి విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఉత్సాహపరిచారు. సోమవారం కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి లోకేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా ఆరా తీశారు.



**పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి**

తనిఖీలో భాగంగా మంత్రి లోకేశ్ నేరుగా పదో తరగతి 'ఏ' సెక్షన్ గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం కేవలం 67 శాతంగా ఉంది. ఇది రాష్ట్ర సగటు కంటే 11 శాతం తక్కువ. మీ సీనియర్ల కంటే మీరు బాగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశలు. నా జీవితంలో కూడా ఆ సమయంలోనే మార్పు వచ్చింది. ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

## చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి కుప్పానికి, ఇప్పటి కుప్పానికి ఎంతో తేడా ఉంది: నారా భువనేశ్వరి




- కుప్పం పీఎంకే తాండాలో పర్యటించిన నారా భువనేశ్వరి
- మహిళలు ఏదైనా సాధించగలరని, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచన
- కుప్పంకు 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ
- కృష్ణా జలాలతో కుప్పం నీటి కష్టాలు తీర్చింది చంద్రబాబేనని వెల్లడి
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేస్తోందని స్పష్టం

అమరావతి,: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కుప్పం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళుతోందని ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. సోమవారం రామకుప్పం మండలం, పీఎంకే తాండాలో పర్యటించిన ఆమె, స్థానిక మహిళలతో ముఖాముఖి నిర్వహించారు.

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం: మంత్రి నారా లోకేశ్




- వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దామని లోకేశ్ సవాల్
- జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' జబ్బు ఉందని ఎద్దేవా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యమన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు

## ఆసుపత్రి నుంచి సోనమ్ వాంగ్‌చుక్ డిశ్చార్జ్.. నేరుగా అక్కడకు..

మొదటి పేజి తరువాయి

మహాత్మా గాంధీకి కృతజ్ఞత చెప్పేందుకే వచ్చానని వాంగ్‌చుక్ అన్నారు. అహింసాయుత ఉద్యమం గాంధీ చూపిన మార్గమని చెప్పారు. ఇంతకు ముందు వాంగ్‌చుక్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో వీడియో విడుదల చేస్తూ.. "ఈ రోజు నన్ను డిశ్చార్జ్ చేస్తున్నారు. ఇప్పుడు నేను చాలా బాగున్నాను. నా శరీరం నెమ్మదిగా బలాన్ని తిరిగి పొందుతోంది" అని చెప్పారు. లద్ధాక్‌కు తిరిగి వెళ్లే ముందు మహాత్మా గాంధీకి నివాళి అర్పించేందుకు రాజ్‌ఘాట్‌కు వెళ్తానని చెప్పారు. జంతర్ మంతర్ వద్ద జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నపత్రం లీక్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో సాగిన విద్యార్థుల ఆందోళనకు పెద్ద సంఖ్యలో వచ్చి మద్దతు ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మెదాంతా ఆస్పత్రి కూడా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ప్రకటన విడుదల చేసింది. "డిశ్చార్జ్ చేసే సమయానికి ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది. ఆయన పూర్తిగా అప్రమత్తంగా ఉన్నారు. ఔట్ పేషెంగ్‌లా వచ్చి క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని సూచించాం" అని మెదాంతా ది మెడిసిటీ వైద్య సూపరింటెండెంట్ డాక్టర్ సంజయ్ దురాణి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వాంగ్‌చుక్ జూలై 21న ఢిల్లీలో జరిగిన 'సంసద్ చలో' ర్యాలీ తర్వాత ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. జూలై 18న జంతర్ మంతర్ నుంచి ఆయనను తీసుకెళ్లి ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ 3 రోజుల పాటు చికిత్స పొందారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు వ్యతిరేకంగా, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో విస్తృత సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ వాంగ్‌చుక్ జంతర్ మంతర్ వద్ద 26 రోజుల నిరాహార దీక్షకు నాయకత్వం వహించారు. ప్రధాన్ రాజీనామాకు ఒక రోజు ముందు, జూలై 24న ఆయన నిరాహార దీక్షను ముగించారు.

## చంద్రుడి గుంతల వెనుక అసలు కథ ఇదే..
## కొత్త అధ్యయనంలో ఆసక్తికర విషయాలు

ఢిల్లీ,: రాత్రివేళ ఆకాశంలో కనిపించే చంద్రుణ్ని గమనిస్తే పెద్ద పెద్ద మచ్చలు స్పష్టంగా కనిపిస్తాయి. అయితే అవన్నీ గుంతలు అనే విషయం శాస్త్రవేత్తలు ఎప్పుడో తేల్చారు. అయితే అవి ఎలా ఏర్పడ్డాయి? ఎందుకు అన్ని గుంతలు ఉన్నాయి? అనే ప్రశ్నకు శాస్త్రవేత్తలు తాజాగా కొత్త సమాధానం కనుగొన్నారు. చంద్రుడి అవతలి వైపు నుంచి చైనా తీసుకొచ్చిన రాతి నమూనాలపై నిర్వహించిన అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిశోధన సౌర కుటుంబం తొలి దశ చరిత్రపై కొత్త అవగాహన కల్పిస్తోంది. చంద్రుడిపై కనిపించే గుంతల చరిత్రపై కొత్త ఆధారాలు లభించాయి. భూమిపై గాలి, వర్షం, అగ్నిపర్వతాలు, భూకంపాల వంటి ప్రకృతి మార్పుల వల్ల పురాతన ఆనవాళ్లు చెరిగిపోతుంటాయి. కానీ చంద్రుడిపై అలాంటి మార్పులు చాలా తక్కువగా ఉండటంతో గ్రహశకలాలు, తోకచుక్కలు ఢీకొన్న ప్రతిసారి ఏర్పడిన గుంతలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. అందుకే చంద్రుణ్ని గత చరిత్రను భద్రపరిచిన 'టైమ్ క్యాప్సూల్'గా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. చైనా చేపట్టిన చాంగ్‌ఈ-6 మిషన్ చంద్రుడి అవతలి వైపు నుంచి రాతి నమూనాలను భూమికి తీసుకొచ్చింది. వాటిని పరిశీలించిన శాస్త్రవేత్తలు.. గతంలో భావించినట్లు ఒకేసారి భారీ సంఖ్యలో గ్రహశకలాలు ఢీకొనలేదని తేల్చారు. బిలియన్ల ఏళ్ల పాటు క్రమంగా ఢీకొట్టే ఘటనలు తగ్గుతూ వచ్చాయని గుర్తించారు. పరిశోధకులు 4.33 బిలియన్ నుంచి 1.13 బిలియన్ సంవత్సరాల నాటి రాతి నమూనాలను విశ్లేషించారు. ఈ అధ్యయనం ప్రకారం ఒకప్పుడు భావించిన 'లేట్ హెవీ బంబార్డ్‌మెంట్' సిద్ధాంతానికి భిన్నమైన ఆధారాలు లభించాయి. సుమారు 4 బిలియన్ సంవత్సరాల క్రితం ఒక్కసారిగా భారీ స్థాయిలో ఢీకొన్న ఘటనలకన్నా, కాలక్రమేణా వాటి సంఖ్య తగ్గుతూ వచ్చిందని వెల్లడైంది. ఈ పరిశోధన భూమి చరిత్రను అర్థం చేసుకోవడంలో కూడా ఉపయోగపడనుంది. భూమి, చంద్రుడు రెండూ దాదాపు 4.5 బిలియన్ సంవత్సరాల క్రితం ఒకే సమయంలో ఏర్పడ్డాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందువల్ల చంద్రుడిని గ్రహశకలాలు ఢీకొట్టిన ఘటనలు.. అప్పటి భూమిపై కూడా ఎలాంటి పరిస్థితులు ఉండేవో అంచనా వేయడానికి దోహదపడతాయని భావిస్తున్నారు. భూమిపై జీవం ఆవిర్భావానికి ఈ ఘటనలు ఏమైనా కారణమయ్యాయా అనే అంశంపై కూడా మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

## లాఠీచార్జ్ ఎలా చేస్తారు?.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

విద్యార్థుల ఆందోళనలను సాకుగా చూపుతూ పోలీసులు మితిమీరిన బలప్రయోగాన్ని సమర్థించలేరని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. కాగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, సీజేపీ నిరసనల సందర్భంగా వారిపై పోలీసుల చర్యల విషయమై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై సోమవారం విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ చేయలేరు. ఎక్కడైనా పోలీసులు మితిమీరిన బలప్రయోగానికి పాల్పడితే దానిని అరికట్టాల్సిందే. ప్రతి పౌరుడి హక్కులను రక్షించాల్సిన బాధ్యత రాష్ట్రానిదే. ఈ విచారణలో జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి మాట్లాడుతూ..'విద్యార్థుల భద్రత ఎంత ముఖ్యమో, పోలీసుల భద్రత కూడా అంతే ముఖ్యం. నిరసనకారులు పోలీసులపై కూడా దాడులకు పాల్పడకూడదు. పోలీసుల చర్యలకు సంబంధించి తగిన ఎస్‌ఓపీలు ఎందుకు లేవో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరవచ్చు" అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో నిరసనల్లోకి ఆకతాయిలు, సామాజిక విద్రోహ శక్తులు చొరబడి పోలీసులపై దాడులకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని కోర్టు వ్యాఖ్యానించింది. అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఉండాలని స్పష్టం చేసింది. శాంతియుత నిరసనలు, పోలీసుల చర్యల నిర్వహణకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన మార్గదర్శకాలు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నిరసనకారులు కూడా హింసకు తావులేకుండా ఆత్మనియంత్రణ, క్రమశిక్షణ పాటించడం అత్యంత కీలకమని పేర్కొంది. విద్యార్థుల నిరసనలు, పోలీసుల వ్యవహార శైలిపై దాఖలైన పిటిషన్లపై తదుపరి విచారణను సుప్రీంకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది.

## రేవంత్ రెడ్డి 21 ఏళ్ల వయసు ప్రతిపాదన..
## తెలంగాణ బీజేపీ చీఫ్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, : చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కొట్టిపారేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం ఈ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వాన్ని జెన్-జీ యువత ప్రశ్నిస్తారనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. చట్టసభల సభ్యులకు తగిన అనుభవం అవసరమని భావించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి రాజ్యాంగ నిర్మాతలు ఈ వయసును 25 ఏళ్లుగా నిర్ధారించారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తొలగించి ఒక యువ నేతకు బాధ్యతలు అప్పగించాలని రాంచందర్ రావు సవాల్ విసిరారు. తమ పార్టీ మాత్రం నితిన్ నబీన్‌ను జాతీయ అధ్యక్షుడిగా నియమించి యువతకు నిజమైన ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన పోల్చి చెప్పారు. దేశంలోని యువత బీజేపీపైనే విశ్వాసం ఉంచిందని, అందుకే తమ పార్టీ అతిపెద్ద రాజకీయ శక్తిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన జెన్-జీ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, స్థానిక సంస్థల ప్రతినిధులుగా పోటీ చేయగలిగినప్పుడు, ఎమ్మెల్యే, ఎంపీలుగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. ఈ అంశంపై ఆగస్టు మొదటి వారంలో శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తీర్మానం చేస్తామని, దాన్ని ప్రధాని నరేంద్ర మోదీకి పంపుతామని ప్రకటించారు.

## హైకోర్టు సంచలన నిర్ణయం..
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

మొదటి పేజి తరువాయి



కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారం విచారణకు వచ్చిన సందర్భంగా రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని అందులో పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించి పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టులు, న్యాయవ్యవస్థపై తమకు అత్యున్నత గౌరవం ఉందని పేర్కొంటూ జరిగిన పరిణామాలకు బేషరతుగా క్షమాపణలు కోరారు. అయితే రంగనాథ్ వివరణతో సంతృప్తి చెందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రంగనాథ్‌పై ఇప్పటికే దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని గుర్తు చేసింది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ కేసులు ఎందుకు నమోదవుతున్నాయని ప్రశ్నించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని ప్రభుత్వ న్యాయవాదిని నిలదీసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే తీరును ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలు హైడ్రా వ్యవహారంలో కీలక పరిణామంగా మారాయి. కమిషనర్ మార్పుతో పాటు ఐజీ స్థాయి అధికారిని నియమించాలని ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## కేసులు ఎత్తివేయకుంటే..
## - కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

ఢిల్లీ,: నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, అసోం, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాల్లో విద్యార్థులు, నిరసనకారులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. "బీజేపీ లేదా ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిరసనకారులపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోబోమని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలోనే మేము మా దేశవ్యాప్త ఆందోళనను విరమించుకున్నాం. అయితే, ప్రస్తుతం వస్తున్న నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకుని, అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేసేలా చూడాలని కోరారు. మంగళవారం లోగా లిఖితపూర్వక హామీ ఇస్తామన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఒకవేళ హామీలను గౌరవించకపోతే తదుపరి కార్యాచరణ చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర మంత్రులతో జరిపిన చర్చల అనంతరం సీజేపీ తన 36 రోజుల సుదీర్ఘ ఆందోళనను శనివారం విరమించుకున్న విషయం తెలిసిందే. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసనకారులపై నమోదైన కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వ హామీల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఢిల్లీలో నమోదైన సుమారు 15 ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణపై ఉన్నతాధికారుల నుంచి అధికారిక ఆదేశాలు వచ్చాకే తదుపరి చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. మరోవైపు, బీహార్‌లోని సివాన్‌లో నిరసనకారులపై ఏకే-47 ఎక్కుపెట్టిన ఒక కానిస్టేబుల్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

## 'హైకోర్టు తీర్పు సీఎం రేవంత్‌కు చెంప దెబ్బ'

హైదరాబాద్ : హైదరాబాద్ హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ తీర్పు సీఎం రేవంత్‌కు చెంప దెబ్బగా అభివర్ణించిన ప్రవీణ్‌కుమార్.. హైడ్రా పేరుతో ప్రభుత్వం ఎన్నో దారుణాలు చేసిందన్నారు. హిట్లర్ ఆదర్శమంటూ హైడ్రాను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్.. క్రూరమైన 99 జీవో తీసుకొచ్చారన్నారు. హిట్లర్ రక్తపాతం చేసినట్లు హైడ్రాతో హైదరాబాద్‌లో విధ్వంసం సృష్టించారన్నారు. 'దివ్యాంగుల కాలనీని కూడా హైడ్రా నేలమట్టం చేసింది. అమీన్‌పూర్‌లో ఎన్నో బిల్డింగ్‌లను కూల్చేశారు. ఘోరమైన, క్రూరమైన చరిత్ర హైడ్రాకు ఉంది. జీవో నంబర్ 99లో చెప్పినట్లు హైడ్రా నడుచుకోలేదు. కూల్చివేతలు వద్దని హైకోర్టు చెప్పినా బిల్డింగ్‌లను నేలమట్టం చేశారు. కోర్టులకు సెలవులు ఉన్నప్పుడు చూస్కొని హైడ్రా విరుచుకుపడేది. హైడ్రా పేరుతో ఎన్నో దారుణాలు చేశారు. పిల్లల పుస్తకాలు చిందర వందర చేశారు, ముసలమ్మను ఈడ్చిపడేశారు. దిగువ మధ్యతరగతి, పేదల ఇళ్లపై హైడ్రా విరుచుకుపడింది. ధనవంతుల బిల్డింగ్‌ల జోలికి హైడ్రా వెళ్లలేదు. సీఎం రేవంత్ సోదరుడు ఇల్లును హైడ్రా కూల్చలేదు. రంగనాథ్ కాకపోతే మరొకరు వస్తారు.. అసలు చేపిస్తున్నది ఎవరు..?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రవీణ్ కుమార్.

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు: కిషన్ రెడ్డి



మొదటి పేజి తరువాయి

సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాల కోసం సింగరేణిని వాడుకుని, దానికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని చేకూర్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థలో 49 శాతం వాటా, తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్న ఆయన... కేసీఆర్ పాలనలో సింగరేణిని ఒక రాజకీయ వేదికగా మార్చేసి, దాని ఆదాయానికి కోలుకోలేని గండి కొట్టారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిని పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ సింగరేణి పరిస్థితిలో పెద్దగా మార్పు ఏమీ రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, సింగరేణి పునరుద్ధరణకు, కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ..
## కరూర్ బాధితుల నియామకాలు రద్దు



ఢిల్లీ,: కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకాలు రాజ్యాంగంలోని 14, 16 అధికరణాలకు (సమానత్వపు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు) విరుద్ధమని పేర్కొంటూ సోమవారం కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్. శక్తివేల్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. "విషాదకర ఘటనలు సంభవించినప్పుడు పరిహారంగా ప్రభుత్వ ఉద్యోగాలను పంపిణీ చేయలేరు. ఇది ఇప్పటికే కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి, విధి నిర్వహణలో ఉండి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అన్యాయం చేయడమే అవుతుంది" అని కోర్టు అభిప్రాయపడింది. ఇటువంటి నియామకాలను అనుమతిస్తే భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వంటి ఇతర ఘటనలు జరిగినప్పుడు కూడా బాధితులు ఇదే తరహా డిమాండ్లు చేసే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్?లో ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ నిర్వహించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, తన కరూర్ పర్యటనలో బాధితుల కుటుంబాలకు చెందిన 31 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. వారిలో ఇప్పటికే 29 మంది విధుల్లో చేరారు. ఈ నియామకాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని తేల్చింది. నేరుగా ఉద్యోగాలు కల్పించడానికి బదులుగా బాధితుల కుటుంబ సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శిక్షణ వంటివి అందించి, వారు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది.

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో
## బహిరంగ చర్చకు నేను సిద్ధం: మంత్రి నారా లోకేశ్



అమరావతి,: డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ అధినేత జగన్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే చర్చకు రావాలని ఆయన అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేశ్, జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు నేను సిద్ధం. ఈ చర్చ కేవలం డీఎస్సీకే పరిమితం కాదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన లిక్కర్, భూ కుంభకోణాలపై కూడా చర్చిద్దాం" అని సవాల్ విసిరారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీది అయితే, ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయని నీచ చరిత్ర జగన్‌ది అని లోకేశ్ ధ్వజమెత్తారు. "వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు. మేము 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే, దాన్ని అడ్డుకోవాలని 150 కేసులు వేశారు. ఆ కేసులన్నీ కోర్టులు కొట్టివేయడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే.. గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయ్‌ను గొడ్డలితో లేపేయడం, తల్లి, చెల్లిని ఇంటి నుంచి తరిమేయడం అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' (సీసీడీ) అనే జబ్బు ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకొచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి పరిశ్రమలను తానే తెచ్చానని జగన్ చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ విజయాలను, వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాలు గెలిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి కుప్పానికి, ఇప్పటి కుప్పానికి ఎంతో తేడా ఉంది: నారా భువనేశ్వరి

అమరావతి,: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కుప్పం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళుతోందని ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. సోమవారం రామకుప్పం మండలం, పీఎంకే తాండాలో పర్యటించిన ఆమె, స్థానిక మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచినందుకు తాండా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి కుప్పానికి, ఇప్పటి కుప్పానికి ఎంతో వ్యత్యాసం ఉందని భువనేశ్వరి గుర్తుచేశారు. నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే కాకుండా, ఒకేసారి 30 పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నారని, వీటి ద్వారా వేలమందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. గతంలో తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడిన కుప్పానికి కృష్ణా జలాలను తీసుకొచ్చి దశాబ్దాల కలను చంద్రబాబు నెరవేర్చారని, నదుల అనుసంధానంతో సాగు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాకూడదని, వారిలో ఏదైనా సాధించగల శక్తి ఉందని భువనేశ్వరి ప్రోత్సహించారు. నైపుణ్య శిక్షణా కేంద్రాల ద్వారా శిక్షణ పొంది, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. "ఒకప్పుడు వ్యాపారం అంటే నాకూ తెలియదు. ధైర్యంగా ముందడుగు వేస్తేనే ఏదైనా సాధించగలం" అని తన అనుభవాన్ని పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితులు కూడా లేవని ఆమె విమర్శించారు. చంద్రబాబు సుపరిపాలన అందిస్తారనే బలమైన నమ్మకంతోనే ప్రజలు కూటమిని ఆశీర్వదించారని అన్నారు. ఎన్నికల హామీలైన ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పీఎంకే తాండాలో రూ.75 లక్షలతో సీసీ రోడ్లు, రూ.30 లక్షలతో రహదారుల నిర్మాణం చేపట్టామని, కమ్యూనిటీ భవనంతో పాటు గోకులం షెడ్లకు, ఓం శక్తి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు భువనేశ్వరి వివరించారు.

## రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...
## ఇక ఫలితాలపై దృష్టి సారించాలి: మంత్రి నారా లోకేశ్



మొదటి పేజి తరువాయి

ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

చిక్కీకే ఎక్కువ మంది ఓటు

అనంతరం పాఠశాలలో అమలవుతున్న 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్' అందజేత, మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం (ఫైన్ రైస్) అందిస్తున్నామని తెలిపారు. "మీలో రాగిజావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం?" అని మంత్రి సరదాగా ప్రశ్నించగా, ఎక్కువ మంది చిక్కీకే ఓటేశారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాలకు 2.76 రేటింగ్ ఉన్నప్పటికీ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్) కేవలం 0.9 శాతం రేటింగ్‌తో చాలా తక్కువగా ఉండటంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "అద్భుతమైన వసతులు, మంచి ఉపాధ్యాయులు ఉన్నా ఫలితాలు ఎందుకు రావడం లేదు? పట్టణానికి దగ్గరగా ఉన్న పాఠశాలలో ఈ పరిస్థితి ఆమోదయోగ్యం కాదు" అని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రెండూ ముఖ్యమే

విద్యావ్యవస్థ విజయవంతం కావాలంటే సాఫ్ట్‌వేర్ (బోధన), హార్డ్‌వేర్ (వసతులు) రెండూ ముఖ్యమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇంటర్మీడియట్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే వొకేషనల్ కోర్సుల ల్యాబ్‌లపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. 340 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఫలితాల్లో గణనీయమైన మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చి ఉత్సాహపరిచారు.

## తిరుపతిలో కలకలం.. తొలి కరోనా కేసు నమోదు



అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. తాజాగా తిరుపతిలో తొలి కరోనా కేసు నమోదయింది. తిరుపతి అర్బన్ ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కోవిడ్ పాజిటివ్‌గా తేలడంతో తిరుపతిలో మొదటి కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా, జూలై 23న నిర్వహించిన పరీక్షల్లో కరోనా నిర్ధారణ అయింది. అయితే ఆమె కుటుంబ సభ్యులకు జరిపిన పరీక్షల్లో ఎలాంటి వైరస్ లక్షణాలు లేవని వైద్యారోగ్య శాఖ స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కూడా కేసుల సంఖ్య పెరుగుతోంది. శనివారం ఒక్కరోజే ఏపీలో మరో 10 మందికి పైగా కరోనా బారిన పడ్డారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 49కి చేరగా, ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 24 మంది చికిత్స పొందుతున్నారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొత్త కేసులు వెలుగుచూడగా... కృష్ణా, తిరుపతి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కో కేసు నమోదైంది. ఇప్పటివరకు రాష్ట్రంలో కరోనాతో నలుగురు మృతి చెందినట్లు వైద్యశాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. కేసుల సంఖ్య పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు.

## గ్లాస్గోలో రజతంతో మెరిసిన రాజా ముత్తుపాండి..
## తమిళనాడు అథ్లెట్‌కు సీఎం విజయ్ భారీ నజరానా



ఢిల్లీ,: స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడలు 2026లో రజత పతకం సాధించిన తమిళనాడు వెయిట్‌లిఫ్టర్ రాజా ముత్తుపాండికి రాష్ట్ర ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. పురుషుల 65 కేజీల విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన రాజాకు రూ. 30 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. ఈ విజయం రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజా ముత్తుపాండికి సీఎం విజయ్ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై రాజా కనబరిచిన పట్టుదల, రికార్డు స్థాయి ప్రదర్శన తమిళనాడుకు, యావత్ దేశానికి గర్వకారణమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యున్నత క్రీడా ప్రోత్సాహకాల్లో ఒకటిగా ఈ నగదు పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రాజా విజయం స్ఫూర్తితో రాష్ట్రంలోని వర్ధమాన క్రీడాకారులు క్రీడల్లో రాణించి, తమిళనాడుకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో రాజా ముత్తుపాండి మొత్తం 286 కిలోల బరువును ఎత్తి రెండో స్థానంలో నిలిచాడు. స్నాచ్ విభాగంలో తొలి ప్రయత్నంలో 125 కేజీలు, రెండో ప్రయత్నంలో 126 కేజీలు విజయవంతంగా ఎత్తాడు. ఇక క్లీన్ అండ్ జర్క్ విభాగంలో 158 కేజీలు, 160 కేజీల బరువును సునాయాసంగా ఎత్తి రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. ఈ విజయంపై సీఎం విజయ్ స్పందిస్తూ.. "గ్లాస్గో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 65 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో రజత పతకం గెలిచిన రాజా ముత్తుపాండికి నా హృదయపూర్వక అభినందనలు. అతడి విజయం తమిళనాడుకు ఎంతో గర్వకారణం. ఈ విజయం మన యువతకు స్ఫూర్తినివ్వాలని, తమిళనాడుకు, దేశానికి మరిన్ని విజయాలు సాధించిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. రాజా ముత్తుపాండికి అంతర్జాతీయ పోటీల్లో పతకాలు గెలవడం కొత్తేమీ కాదు. 2025లో జరిగిన కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లోనూ రజతం సాధించాడు. అదే ఏడాది నార్వేలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 65 కేజీల విభాగంలో 9వ స్థానంలో నిలిచి, తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనగా 299 కేజీల (స్నాచ్ 130 కేజీలు ం క్లీన్ అండ్ జర్క్ 169 కేజీలు) బరువును ఎత్తాడు.

## నేను స్ట్రీట్ ఫైటర్‌ను: జైరామ్ రమేశ్‌కు ధర్మేంద్ర ప్రధాన్ కౌంటర్



ఢిల్లీ,: నీట్ పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌కు సోమవారం పార్లమెంటులో ఘన స్వాగతం లభించింది. చిరునవ్వుతూ కారు దిగిన ధర్మేంద్ర ప్రధాన్, అందరికీ అభివాదం చేస్తూ లోపలికి వెళ్లారు. పలువురు అధికార పక్ష ఎంపీలు ఆయనకు సంఘీభావం తెలుపుతూ శాలువా కప్పి, సంప్రదాయ టోపీతో సత్కరించారు. ఎలాంటి ఆరోపణలు లేకపోయినా ఒక మంత్రి స్వచ్ఛందంగా రాజీనామా చేయడం ఇదే మొదటిసారని ఒక ఎంపీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పార్లమెంట్ కారిడార్‌లో కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్, ధర్మేంద్ర ప్రధాన్‌ను ఉద్దేశించి "అప్పుడప్పుడు ఇలా జరుగుతుంటుంది" అని వ్యాఖ్యానించారు. దీనికి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, "ఏమీ జరగలేదు. నేను వీధి పోరాటాల నుంచి వచ్చిన యోధుడిని (స్ట్రీట్ ఫైటర్), ఏసీ గదుల్లో కూర్చునే కార్యకర్తను కాదు" అని కౌంటర్ ఇచ్చారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో జరిగిన నిరసనల నేపథ్యంలో, ఆయన రాజీనామా చేయాలనే డిమాండ్ బలంగా వినిపించడంతో శనివారం ప్రధాన్ తన పదవి నుంచి తప్పుకున్నారు. దేశ వ్యతిరేక శక్తులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకోకూడదని, విద్యార్థుల భవిష్యత్తు చట్టపరమైన చిక్కుల్లో పడకూడదనే ఉద్దేశంతోనే తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## సామాజిక మాధ్యమాల్లో స్వేచ్ఛకు జవాబుదారీతనం తోడు కావాలి

### (స్వేచ్ఛకు వివేకం తోడైతేనే సమాచారం సమాజానికి శక్తి అవుతుంది)

సామాజిక మాధ్యమాలు నేడు వ్యక్తి జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. భావ వ్యక్తీకరణ, సమాచార మార్పిడి, ప్రజా చైతన్యం, అత్యవసర సేవలు, విద్య, వ్యాపారం వంటి అనేక రంగాల్లో అవి విప్లవాత్మక మార్పులకు దోహదపడ్డాయి. అయితే, ఇదే వేదికలు తప్పుడు సమాచారం, విద్వేష ప్రచారం, ఆర్థిక మోసాలు, వ్యక్తిత్వ హననానికి ఆయుధాలుగా మారడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అందుకే సామాజిక మాధ్యమాల్లో అపరిమిత స్వేచ్ఛ కంటే బాధ్యతాయుత స్వేచ్ఛ కాలానుగుణ అవసరంగా మారింది. ఇటీవలి కాలంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో సోషల్ మీడియా ద్వారా వ్యాపించిన వదంతులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఘటనలు నమోదయ్యాయి. కృత్రిమ మేధ సాయంతో రూపొందించిన డీప్‌ఫేక్ వీడియోలు, ప్రముఖుల పేర్లతో నకిలీ ప్రకటనలు, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాలు, ఎన్నికల సమయంలో అసత్య ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించాయి. ఇటీవల పలు రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు శాఖలు అధికారిక సమాచారం తప్ప ఇతర ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు పదేపదే విజ్ఞప్తి చేయాల్సి వచ్చింది. ఒక తప్పుడు సందేశం లక్షలాది మందికి చేరి సమాజంలో అలజడి సృష్టించగలదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కల్పించింది. అయితే ఏ హక్కుకైనా బాధ్యత సహజసిద్ధమైన తోడు. ఇతరుల గౌరవాన్ని దెబ్బతీయడం, అసత్య ప్రచారంతో సామాజిక శాంతిని భంగం చేయడం, ద్వేషాన్ని రెచ్చగొట్టడం భావ స్వేచ్ఛ పరిధిలోకి రావు. అందువల్ల ప్రతి పౌరుడు ఏ సమాచారాన్నైనా పంచుకునే ముందు దాని నిజానిజాలను నిర్ధారించుకోవడం నైతిక బాధ్యతగా భావించాలి. సామాజిక మాధ్యమ సంస్థల బాధ్యత కూడా తక్కువేమీ కాదు. నకిలీ ఖాతాల గుర్తింపు, డీప్‌ఫేక్‌లను వేగంగా గుర్తించే సాంకేతిక వ్యవస్థలు, తప్పుడు సమాచారంపై తక్షణ చర్యలు, పారదర్శక ఫిర్యాదు పరిష్కార విధానం మరింత సమర్థవంతంగా అమలు కావాలి. అదే సమయంలో నియంత్రణ పేరుతో భావ స్వేచ్ఛను అనవసరంగా కట్టడి చేయకుండా ప్రభుత్వం సమతుల్య దృక్పథాన్ని అవలంబించాలి. డిజిటల్ యుగంలో డిజిటల్ అక్షరాస్యత కూడా ప్రాథమిక విద్యలో భాగం కావాలి. పిల్లలు, యువత, వృద్ధులు---అందరికీ సమాచారం నిజమా కాదా అనే విషయాన్ని పరిశీలించే అలవాటు పెంపొందించాలి. "చూసినది నిజం కాదు... ధృవీకరించినదే నిజం" అనే సంస్కృతి ఏర్పడినప్పుడే అసత్య ప్రచారానికి అడ్డుకట్ట పడుతుంది. సామాజిక మాధ్యమాలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తివంతమైన సాధనాలు. అయితే అవి బాధ్యతతో వినియోగించినప్పుడే సమాజానికి మేలు చేస్తాయి. స్వేచ్ఛకు సంయమనం, సమాచారానికి సత్యం, వినియోగానికి బాధ్యత జతకలిసినప్పుడే డిజిటల్ భారతం మరింత సురక్షితంగా, ప్రజాస్వామ్యం మరింత బలోపేతంగా నిలుస్తుంది. -- హెచ్. ప్రతాప్

## మాజీ లస్కర్ లాజరస్ కు నివాళులు అర్పించిన వైసీపీ నేతలు





నందవరం,శివసూర్య, జూలై 27:--కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నందవరం జులై 27() మండల పరిధిలోని ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన మాజీ లస్కర్ లాజరస్ (80) అనారోగ్యం కారణంగా ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం



తెలుసుకున్న వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి.. మాజీ ఎంపీపీ బసిరెడ్డి.. టిబిపి బోర్డ్ మాజీ డైరెక్టర్.. వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నారాయణ రెడ్డి. మండల పరిధిలోని ఆయా గ్రామాల వైకాపా సర్పంచులు మరియు ఎంపీటీసీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. మృతి చెందిన లాజరస్ కుటుంబ సభ్యులు నరసన్న.. వసంత రాజు సక్కరప్ప.. ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గతంలో లస్కర్ గా మృతుడు లాజరస్ రైతులకు చేసిన సేవలను. కొనియాడారు. అనారోగ్యం తో ఆకస్మికంగా మృతి చెందిన లాజరస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ పేర్కొన్నారు. లాజరస్ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండగా ఉంటామని హామీ ఇచ్చారు. లాజరస్ అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కర్నూలు జిల్లాలోని విద్యారంగ సమస్యల ను పరిష్కరించాలి...యు ఎస్ ఫ్ ఐ . బీసీ,ఎస్ సి ఎస్ టీ , మైనారిటీ విద్యార్థి, యువజన సమాఖ్య

విద్యారంగ సమస్యలను పరిష్కరించలేని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన అడ్డుకుంటాం



ఎమ్మిగనూరు, శివసూర్య, జూలై 27: జిల్లాలోని కర్నూలు,ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ ప్రాంతాలలో విద్యారంగ సమస్యలు పట్టించుకోని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను అడ్డుకుంటామని బీసీ,ఎస్ సి ఎస్ టీ , మైనార్టీ మైనారిటీ విద్యార్థి యువజన సమాఖ్య , రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ నాయుడు , ...యు ఎస్ ఫ్ ఐ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ ఈనెల 29న కర్నూలు జిల్లా ఆదోని పర్యటనకు వస్తున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు పశ్చిమ ప్రాంతంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించిన తర్వాతే ఆదోని గడ్డపై అడుగు పెట్టాలని , ఎన్నికల ముందు యువగల్లం పాదయాత్రలో భాగంగా పశ్చిమ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని ,మా ప్రభుత్వం వచ్చాక పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తానని చెప్పిన నారా లోకేష్ గారు, అధికారంలోకి వచ్చాక ఆయన మాత్రమే విద్యా శాఖ మంత్రి అయ్యాడని, ఈ ప్రాంతంలో ఉండే సమస్యలు అలాగే ఉండిపోయాయని , ఈ వలసలను చూసి చలించిపోయానన్న నారా లోకేష్ ఈ ప్రాంతంలోని అనేక కుటుంబాలు తమ పిల్లలను చదివించుకోలేక సరియైన హాస్టల్ వసతులు లేక ఇప్పటికీ తమ పిల్లలను వెంటబెట్టుకొని ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని సంగతి కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు పశ్చిమ ప్రాంతంలో ఉండే విద్యార్థులకు అదనంగా ప్రతి మండలానికి మరో కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని అనేకసార్లు ప్రభుత్వాలకు విన్నవించుకున్న మా ప్రాంతం వెనుకబాటుకు గురి అవుతున్న కూడా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని , ఆదోని పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎమ్మిగనూరు పట్టణంలో మహిళ డిగ్రీ కళాశాల మరియు బీసీ ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో త్వరగా పూర్తిచేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని , జిల్లాలోని విద్యారంగా సమస్యలు పరిష్కరించిన తర్వాత పర్యటనకు రావాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యన్,సందీప్,మధు, ఇమ్రాన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

ఆదోని పట్టణంలోని బీసీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో కె. అరుణ దేవి

పారిశుద్ధ్యం, ఆహార నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి



ఆదోని,శివసూర్య,జూలై 27:విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, భోజనం, విద్యా సౌకర్యాలు నాణ్యంగా అందుతున్నాయో లేదో ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. అరుణ దేవి సోమవారం ఆదోని పట్టణంలోని ప్రభుత్వ బీసీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్, ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల హాస్టల్, తదితర



వసతి గృహాలను సందర్శించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుత్, పడక గదుల పరిశుభ్రత, విద్యార్థుల హాజరు నమోదు, మెస్ నిర్వహణ, స్టాక్ రిజిస్టర్లు, హాజరు పట్టికలు, ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలు, అవసరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అరుణ దేవి మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, హాస్టళ్లలో నివసించే ప్రతి విద్యార్థికి సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం వార్డెన్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. హాస్టళ్లలో ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత వంటి మౌలిక వసతులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హాజరు, చదువుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి విద్యార్థికి అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన చిన్నచిన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత వార్డెన్లు, అధికారులు ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హాస్టళ్ల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆర్డీవో అరుణ దేవి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం -- ప్రతి వినతిపై సత్వర చర్యలు తీసుకోవాలి

పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆదోని ఆర్డీవో కె. అరుణ దేవి



ఆదోని,శివసూర్య,జూలై 27:ప్రజల సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. అరుణ దేవి తెలిపారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్--పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు



సంబంధించిన వినతులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, వారసత్వ మార్పులు, సామాజిక భద్రతా పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు, ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆర్డీవో, అర్జీదారుల సమస్యలను ఓపికగా విని సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలు సకాలంలో అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతోందని, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆర్డీవో తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఓపెన్ స్కూల్ పై అవగాహన సదస్సు

--- ఒకరోజు శిక్షణ కార్యక్రమం



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 27: మండల స్థాయిలో ఓపెన్ స్కూల్ విద్యా విధానంపై సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి.పి చంద్రభూషణరావు హాజరై ఓపెన్ స్కూల్ విద్యా విధానం ప్రాముఖ్యతను వివరించారు. విద్యను మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు, మహిళలు, దివ్యాంగులు, ఇతర కారణాలతో సాధారణ పాఠశాలల్లో చదవలేని వారు ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయిలో అర్హులైన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ లలో చేర్పించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా , మండల విద్యాశాఖ అధికారులు సవర దేవేందర్ రావు, మల్లారెడ్డి పద్మారావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు చిట్టిబాబు, శ్రీనివాసరావు, హౌసింగ్ ఏపీఎం గణేష్ , ఏపీఎం త్రినాధమ్మ , సీఆర్పీలు, సచివాలయ విద్యా కార్యదర్శులు, అంగన్‌వాడీ సూపర్వైజర్ అమరావతి , వివిధ శాఖల అధికారులు, పార్ట్‌టైమ్ ఇన్‌స్పెక్టర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎం ఆర్ సి స్టాఫ్ పాల్గున్నారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ ప్రవేశాలు, విద్యా విధానం, పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు లభించే అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ఓపెన్ స్కూల్ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించారు.

## ప్రశ్నించే హక్కును హరిస్తున్న ప్రభుత్వం.

గద్వాల్ (శివసూర్య )గద్వాల్ జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టెం కిష్టన్న మాట్లాడుతూ, ఏ ఐ టీ యూ సి జిల్లా కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ,నీట్ ఎగ్జామ్ ను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పిన విధానాన్ని తక్షణమే విరమించుకోవాలి. నీట్ ప్రభుత్వ విధానంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు భవిష్యత్తులో ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు సీరియస్ గా చర్య తీసుకోవాలని విన్నవించారు. నీట్ ఎగ్జామును ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పిన విధానాన్ని తక్షణమే ఉపసంహరించి. ప్రభుత్వ విధానంలో పారదర్శకంగా పరీక్షను నిర్వహించేందుకు భవిష్యత్తులో చర్యలు తీసుకోవాలని అలాగే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాటి ఛార్జ్ చేయడం అత్యంత ప్రజాస్వామ్యకం లో శాంతియుతంగా ధర్నాలు చేసుకుని హక్కును కోల్పోయే పరిస్థితులు దురదృష్టకరమైన చర్యాని ఖండిస్తున్నాం. అమానుసమైన నాటి చార్జి చేసిన అధికారుల వారిపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేసింది. అలాగే ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ముఖ్యంగా విద్యార్థులకు తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వ అధికారులను ప్రశ్నించే స్వేచ్ఛ హక్కు రాజ్యాంగం కల్పించింది అలాంటి విద్యార్థుల పట్ల లాటి చార్జ్ దర్శన ప్రవర్తించడం వారి బట్టలను చించడం వంటి బల ప్రయోగం ద్వారా పోరాటాలను ధర్నాలు అణిచివేత ధోరణి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆశన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకోట లో నూతన రచ్చబండ స్ట్రీట్ లైట్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

--- గ్రామీణ ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు రచ్చబండలు ఉపయోగపడాలి -- ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య, జులై 27: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు సోమవారం ఎల్.ఎన్.పేట మండలం పెద్దకోట గ్రామంలో నూతనంగా నిర్మించిన రచ్చబండ, స్ట్రీట్ లైట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... , గ్రామ ప్రజలకు ఇది సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, ప్రజా చర్చలు నిర్వహించుకునేందుకు ఉపయోగకరమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు,పార్టీ గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ డోర్ టు డోర్ కార్యక్రమం

ఎమ్మెల్యే ఎంజీఆర్

--- సంక్షేమ పథకాలు, అభివృద్ధి పై ప్రజలకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 27: పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలం పెద్దకోట గ్రామ పంచాయతీ 170 బూత్ లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికీ (డోర్ టు డోర్) కార్యక్రమంలో నిర్వహించారు. తొలి రోజు ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజలతో నేరుగా మమేకమై అవగాహన కల్పించారు. అలాగే ప్రజల సమస్యలు, సూచనలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆశీస్సులు,సహకారంతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్‌చార్జులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.



అయిజ (శివసూర్య ) రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. సోమవారం అయిజ పట్టణంలోని (రాయచూరు రోడ్డు) ఉత్తనూర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మార్గంలో వెళ్తున్న అన్ని వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల్లో ఏ వస్తువులు తీసుకెళు తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు, తదితర వివరాల తెలుసుకొని అందుకు సంబంధించిన పర్మిట్ పత్రాలు పరిశీలించారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పర్మిట్ల తోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ను పరిశీలించారు. నిషేధిత వస్తువులు రవాణా చేయరాదని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు వాహనంలో ఉండాలని సూచించారు. పత్రాలు సరిగా లేని నాలుగు వాహనాలకు ఫైన్ విధించినట్లు తెలిపారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది నరసన్న గౌడ్ ఉన్నారు.

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు.

## స్థానిక 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో వేముల పెదలింగయ్య సునీత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇల్లు గృహప్రవేశం.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు 33వ డివిజన్ జానకి మోహన్ రెడ్డి ,34 వ డివిజన్ కార్పొరేటర్ ఏదుల శ్రీధర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో వేముల పెద్దలింగయ్య- సునీత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఈరోజు జరిగింది.స్థానిక కార్పొరేటర్ గుమ్మల జానకి మోహన్ రెడ్డి, 34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుల్ల శ్రీధర్ రెడ్డి పాల్గొని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, కత్తుల రాంబాబు, నాగార్జున రెడ్డి, దేవిరెడ్డి, నాగవెల్లి రమేష్ గౌడ్,శ్యామ్,హరి, బొజ్జ వెంకన్న,గోవర్ధనగిరి తదితరులు పాల్గొన్నారు.

## 13వ డివిజన్ విద్యుత్ నగర్ లో జరుగుతున్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ గుమ్మల జానకి మోహన్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధిఃనల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ విద్యుత్ నగర్ లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి గుమ్మల జానకి మోహన్ రెడ్డి పరిశీలించారు .ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, విద్యుత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివో ఏ లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 18 వేల హామీని వెంటనే అమలు చేయాలి

లేకపోతే పెన్ డౌన్ సిద్ధమవుతాం

కలెక్టరేట్ ధర్నాలో జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ హెచ్చరిక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన 18 వేల వేతన హామీని ఇతర వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలతో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్,ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు. ప్రమాద బీమా 10 లక్షలు, టాప్స్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు,పిఎఫ్, ఈఎస్ఐ పర్మినెంట్ ఇవ్వాలని పోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు.వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ ఈ రాష్ట్రంలో అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు పెంపు కోసం ఇచ్చిన జీవోలు సవరించాలని కోరారు.సేర్ప్ సీఈఓ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పి.సులోచన లు మాట్లాడుతూలి వివో ఎల సమస్యలన్నీ పరిష్కరించకపోతే పెన్ డౌన్ కు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న, యూనియన్ జిల్లా నాయకులు కె రేణుక, బి సురేష్, కే చంద్రకళ,వై పాపయ్య ,వల్లెపు రాజేశ్వరి,జటావత్ సరోజ,బుర్రి రేణుక, శేఖర్ పద్మ ,ఆర్ బి నాయక్ ధనలక్ష్మి ,కే సువర్ణ, సుజాత, సంతోష రజిత సైదులు,సైదమ్మ, లక్ష్మి, అంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




మధిర ఖమ్మమధిర లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అల్పాహార కార్యక్రమం భవిష్యత్ లో దిగ్విజయంగా ముందుకు



సాగాలని జరిపించిన నృసింహ మహా యాగంలో పాల్గొన్న అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటుగా అందించే మిల్క్ యూనిట్ ను ప్రారంభించారు. అల్పాహారం తయారు చేసే యంత్రాలను, కూరగాయలంజ్ శుద్ధిచేసే మెషీనరీని, ఇతర అన్ని రకాల ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అల్పాహారం చేశారు. ఇడ్లి, పొంగల్, ఉప్మా, పూరీ, రాగి ఇడ్లి, ఇతర వంటకాలను ఆయన రుచి చూసారు. అల్పాహారం సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థులకు ఇడ్లిలు, ఇతర వంటకాలను వడ్డించారు. భట్టి విక్రమార్క వడ్డించే సమయంలో ఆయనతో మాట్లాడేందుకు, చేయిని కలిపేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని చూపారు. అనంతరం వివిధ పాఠశాలలకు అల్పాహారాన్ని అందించే వాహనాలను ఉప ముఖ్యమంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సభ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విద్యార్థులంతా ముక్తకంఠంతో పాడడంతో సభ వాతావరణం ఉద్వేగంగా.. ఉత్సాహంగా మారింది. వేదిక మీదున్న ఉప ముఖ్యమంత్రి చిన్నారుల ఉత్సహాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## రెండేళ్ల పాలనలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ---45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం

---ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్ల నున్న టీడీపీ

మెళియాపుట్టి, శివ సూర్య, జూలై 27:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న



సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆదేశాల మేరకు పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో మండలంలో పలువురు నాయకులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల పాటు నిర్వహించనుండగా, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించనున్నారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న కార్యక్రమాలపై కూడా ప్రజలకు అవగాహన



కల్పించనున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్-6' హామీలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, వృద్ధులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించనున్నారు. అలాగే రాష్ట్రంలో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో సాధించిన పురోగతిని



ఇంటింటికీ వివరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించి, స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకునేలా పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోసమాల పిఎసిఎస్ చైర్మన్ సలాన మోహన రావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నంబాల వెంకట్రావు, అనపాన రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లలిత కుమారి, సిలార్, జహీర్, పైడిరాజు, శంకర్, సంతోష్, చక్రి తదితర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీతభత్యాలు ప్రతినెల ఐదులోపు అందేలా కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మకు అర్చక సంఘం కృతజ్ఞతలు



పాలమూరు,శివసూర్య జూలై 27: తెలంగాణ రాష్ట్రంలో ధూప దీప నైవేద్య పథకం కింద సేవలందిస్తున్న అర్చకులకు ప్రతి నెల 5వ తేదీలోపు జీతభత్యాలు అందేలా కృషి చేసి విజయవంతం చేసిన రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మకు రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గతంలో అర్చకులకు జీతభత్యాలు రెండు మూడు నెలలకు ఒకసారి మాత్రమే విడుదల కావడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యేవని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సంఘం నాయకత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించి, అర్చకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు.వారి నిరంతర కృషి ఫలితంగా ప్రతి నెల 5వ తేదీలోపు అర్చకుల ఖాతాల్లో జీతభత్యాలు జమ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని చక్రవర్తి చార్యులు అన్నారు.ఈ సందర్భంగా లక్ష్మీకాంతాచార్యులు వాసుదేవ శర్మతో పాటు సంఘం నాయకులు చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్ తదితరులకు ఉమ్మడి జిల్లా అర్చక సంఘం తరపున ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సేవలందిస్తున్న డి.డి.ఎన్.ఎస్. అర్చకులందరూ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాగే అర్చకుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో వరుణయాగం నిర్వహించిన డీ.డీ.ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జూలై 27 : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ సమీపంలోని శ్రీ గురు ఓంకార పీఠం, శ్రీలేఖ కిరాణా వద్ద గల స్థలదేవత తాయమ్మ అవ్వ దేవాలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం, రైతుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వరుణయాగం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డి.డి.ఎన్.ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సహ కన్వీనర్ ఆచార్య చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో వారి బృందం వేదోక్తంగా నిర్వహించింది.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, రైతులు సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలని సంకల్పంతో ఈ వరుణయాగాన్ని ప్రతిరోజు సుందరకాండ దేవి పురాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డీ.డీ.ఎన్.వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణ హనుమాన్ చాలీసా



ఐజ, శివసూర్య జూన్ 27. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు 30 ఉపకరణాల పంపిణీ



మంత్రాలయం,శివసూర్య, జూలై 27:మంత్రాలయం మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ద్వారా ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఈరోజు జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ నెలలో మంత్రాలయంలో నిర్వహించిన వైకల్య నిర్ధారణ క్యాంప్ లో గుర్తించిన విద్యార్థులకు, వారి లోపానికి అనుగుణంగా అవసరమైన ఉపకరణాలను అందజేశారు. మాంచాల సొసైటీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డిఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీజూా-1 నాగభూషణం, వీజూా-2 రాగన్న గార్ల చేతుల మీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ మండలానికి మొత్తం 30 రకాలఉపకరణాలులిఅందించారు. వాటిలో వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, జూ వీల్ చైర్, ఫోల్డింగ్ వీల్ చైర్, రోలెటర్స్, స్టాండింగ్ ఫ్రేమ్స్వంటివి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, జ=ు లు నరసన్న గౌడ్, బంగారప్ప, భీమేష్, ×జు=ూా కళ్యాణి, శివప్రసాద్, వీ×ూా లలితలిఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సహాయక పరికరాలు అందిస్తామని అధికారులు తెలిపారు.

## అర్చకులు రామకృష్ణ శర్మను ఘనంగా సత్కరించిన జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల,శివసూర్య జూలై 27: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ అర్చకులు, పండితులు రామకృష్ణ శర్మను ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణలో అర్చకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ధూప దీప నైవేద్య అర్చకులందరూ ఐకమత్యంతో పనిచేస్తూ, ఆలయాల అభివృద్ధి, ధర్మ ప్రచారం మరియు భక్తులకు ఆధ్యాత్మిక సేవలను మరింత విస్తృతంగా అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జోషి శర్మ నరేష్ భద్రయ్య నాగరాజు స్థానిక అర్చకులు, పండితులు, భక్తులు మరియు సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన




మహబూబాబాద్ మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అదనపు గదులను నిర్మించాలి ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, నూతన గదుల నిర్మాణాన్ని చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ నాయకులు నవీన్, పవన్, వినయ్, విష్ణు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ




శేరిలింగంపల్లి :జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, వారి సమస్యలను అధికారులతో కలిసి తెలుసుకున్నరూ.పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుండి వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ప్రజల సమస్యలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే మా లక్ష్యమని ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టం చేస్తున్నామని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు

## మాట నిలబెట్టుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు



మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం... ముందుగా తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించి ఉద్యమ కారులకి ప్రభుత్వం మీనిఫెస్టోలో పెట్టిన హామీలని కమిటీ ధ్వారా కాలయాపన లేకుండా అమలు చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యదర్శి సోమారపు వీరాస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులకి ఇచ్చిన హామీలు అమలుకోసం ఉద్యమకారులని గుర్తించడం కోసం ఎని కమిటీ వేయడం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మహబూబాబాద్ జిల్లా ఉద్యమ కారుల పక్షాన కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు సమావేశం ఏర్పాటు చేసుకోనైనది గణేష్ మాట్లాడుతూ కేకే కమిటీ ఆగస్టు 30 తారీకు లోపు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కాలయాపన చేయకుండా 15 తారీకు లోపు అమలు చేయాలి లేనిపక్షంలో స్వరాష్ట్రం కోసం ఎలా అయితే ఉద్యమాలు చేశామో వంట వార్పు రాస్తారోకోలు బందులు లాంటి కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు,, రాష్ట్ర కార్యదర్శి సోమారాపు వీరాస్వామి,జిల్లా ప్రధానకార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దండెం వెంకన్న,కళాకారుల సంగం రాష్ట్ర అధ్యక్షులు బెజ్జం ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి రామారవు, జిల్లా కార్యదర్శి కొడిటి వెంకన్న, జిల్లా యూత్ అధ్యక్షులు బందెల ప్రశాంత్, తొర్రుర్ ఉద్యమకారులు వెంకన్న, బయ్యారం మండల అధ్యక్షులు అడిదెల వీరభద్రం, బయ్యారం ప్రధానకార్యదర్శి గుండాగాని రామానాదం, సహాయ కార్యదర్శి వన్నం రామారావు, భీమనపల్లి యాదగిరి, గుండాల శ్రీనివాస్,చింత కృష్ణ, బాబూలాల్, జెతూ,తదితరులు పాల్గొన్నారు

## పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు.....

మంగపేట మండలం బిఆర్ఎస్ నాయకులు...

- ములుగు. జిల్లా. మంగపేట తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే. పెద్ది



సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మంగపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు. కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజాసేవలోకి రావాలని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు. తాటి కృష్ణ మాట్లాడుతూ. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని. నల్లబెల్లి జడ్పిటిసి గా నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలందించారని అన్నారు. ప్రస్తుతం హైదరాబాదులో చికిత్స పొందుతున్న ఆయన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహంతో త్వరగా కోలుకోవాలని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు. కార్యకర్తలు. దేవస్థాన పూజారులు పాల్గొన్నారు....

## పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



ఖమ్మం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి న్యూ ఢిల్లీ: దేశ పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం లోక్ సభలో ప్రశ్నించారు. దేశంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలైన హిల్ స్టేషన్లు, తీర ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలపై ఎలాంటి దృష్టి పెట్టారో వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన, నీటి కొరత వంటి సమస్యల నివారణ బాధ్యత ప్రధానంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగాలదేనని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించే సమయంలో పర్యాటక ప్రాంతాల సామర్థ్యాన్ని అంచనా వేయాలని, రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, దీనికోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిపారు.హోటళ్లకు పర్యావరణ మార్గదర్శకాలుస్వచ్ఛంద వర్గీకరణ పథకం కింద 1 నుండి 5-స్టార్ హోటళ్లు మురుగునీటి శుద్ధి మొక్కలు (ఎస్టీపీ), వర్షపు నీటి సేకరణ, వ్యర్థాల నిర్వహణ, వాయు-నీటి కాలుష్య నివారణ వంటి పర్యావరణహిత పద్ధతులు పాటించేలా మార్గదర్శకాలు జారీ చేశామని పేర్కొన్నారు.పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి 'ట్రావెల్ ఫర్ లైఫ్' కార్యక్రమం పర్యాటక వ్యాపార రంగంలో పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి 'ట్రావెల్ ఫర్ లైఫ్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు. తక్కువ ప్రసిద్ధి చెందిన ప్రాంతాలపై అవగాహన కల్పించేందుకు 'దేఖో అప్నా దేశ్' చొరవను క్రియాశీలకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వదేశ్ దర్శన్, స్వదేశ్ దర్శన్ 2.0, సీబీడీడీ, ప్రసాద్ వంటి ప్రతిష్టాత్మక పథకాల ద్వారా పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, భద్రత, పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి వివరించారు.

## దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వీడాలి స్వేచ్ఛ వికలాంగుల సంఘం ఆందోళన

సిద్దిపేట, జూలై 27దివ్యాంగుల సమస్యల పట్ల అధికారులు చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తున్నారని సిద్దిపేట స్వేచ్ఛ వికలాంగుల సంఘం నాయకులు ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తమ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం దివ్యాంగుల కోసం అందిస్తున్న ప్రత్యేక వాహనాలను అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులకు కేటాయిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే స్పందించి, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు.

### ఇప్పపువ్వు లడ్డు నాణ్యత పై దృష్టి పెట్టాలి..

### - ములుగు జిల్లా కలెక్టర్. బొర్కాడే హేమంత్ మహాదేవరావు..

- ములుగు జిల్లా(- ములుగు కలెక్టరేట్ ఆవరణంలో పోట్లాపూర్ గ్రామానికి చెందిన సీత స్వయం




సహాయక సంఘం ఏర్పాటు చేసిన ఇప్పపువ్వు లడ్డు స్టాల్ ను సోమవారం ములుగు జిల్లా కలెక్టర్. బొర్కాడే హేమంత్ మహాదేవరావ్ సందర్శించారు. లడ్డు తయారీ విధానం. ముడి పదార్థాల సేకరణ. విక్రయాలపై ఆరా తీశారు. నాణ్యత ప్రమాణాలు. పరిశుభ్రత. రుచికి. ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తులు తయారు చేయాలని మహిళా సంగం సభ్యులకు సూచించారు....

## పేరూరు గోదావరిలో మునిగి వ్యక్తి మృతి



**వాజేడు,:-ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గౌరారపు రామచంద్రం (55) ఆదివారం గోదావరి నదిలో మునిగి మృతి చెందాడు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం రామచంద్రం ఆదివారం మధ్యాహ్నం చేపలు పట్టేందుకు అయ్యవారిపేట సమీపంలోని గోదావరి నది తీరానికి వెళ్లాడు.అక్కడ స్నానం చేసేందుకు నదిలోకి దిగగా లోతు అంచనా వేయలేక నీటిలో మునిగిపోయాడు.సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో గాలించి మృతదేహాన్ని వెలికితీశారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ తెలిపారు.**

## కలిసికట్టుగా స్ఐఆర్ పై దృష్టి సారించాలి గడప గడపకు వెళ్ళి ఓటరును ఓటరు జాబితాలో చేర్చాలి

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 27 పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు బూత్ లెవెల్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో స్ఐఆర్ పై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేవిజయరమణ రావు సమీక్ష సమావేశంనిర్వహించారు.సర్వసభ్య సమావేశం అనంతరం జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు గల రోడ్డు వెడల్పు జరగనున్న రోడ్డును వ్యాపారస్తులను కలుస్తూ పరిశీలించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు ముందుగాదేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్, జీవితాంతం భారతమాత సేవకే అంకితమైన మహోన్నత వ్యక్తి , మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో కలిసికట్టుగా స్ఐర్ పై దృష్టి సారించాలని 36 వార్డులో స్ఐర్ కార్యక్రమంపై ప్రతి ఒక్క కౌన్సిలర్, వార్డ్ ఆఫీసర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అవసరమైతే వార్డులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయించాలని మున్సిపల్ కమిషనర్ కి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు.పట్టణంలోని ప్రధాన రోడ్డు అయిన జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు గల 300 మీటర్ల రోడ్డును వ్యాపారస్తుల కోరిక మేరకు 55 ఫీట్ల వెడల్పు చేయడం జరుగుతుందని దీనికి అందరూ సహకరించాలని కోరారు.రోడ్డు వెడల్పు చేసిన తరువాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ అన్ని హంగులతో పాత రోడ్డు సుందరంగా తీర్చిదిద్దుతామని వ్యాపారస్తుల వ్యాపారం మరింత మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఓటర్లను ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని రేపటి నుండి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గడువు తేదీ వరకు పూర్తి స్థాయిలో స్ఐర్ కార్యక్రమాన్ని శ్రద్ధతో పూర్తి చేయాలని సూచనలు చేశారు. తానే స్వయంగా మున్సిపల్ పరిధిలో స్ఐర్ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నుగుల్లా మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, పట్టణ కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోం గార్డుల సంక్షేమమే ప్రాధాన్యం క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి: సీపీ రష్మి పెరుమాళ్

సిద్దిపేట, జూలై 27 సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోం గార్డులతో పోలీస్ కమిషనర్ రష్మి



పెరుమాళ్, ఐపీఎస్ సోమవారం ప్రత్యేక ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోం గార్డుల విధి నిర్వహణను సమీక్షించిన సీపీ, క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుత సేవలపై కీలక సూచనలు చేశారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి హోం గార్డు విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో హోం గార్డుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.హోం గార్డుల సంక్షేమానికి పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, వారి వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సీపీ రష్మి పెరుమాళ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కార్తీక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్‌లో సభ్యురాలిగా గుత్తుల ధనలక్ష్మి చేరిక




భద్రాచలం : న్యూస్ :భద్రాచలం పట్టణంలోని కొత్తపేట కాలనీకి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు గుత్తుల ధనలక్ష్మి సోమవారం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించి, అసోసియేషన్‌లో సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎస్. రాజబాబు, టి. దాసు, బి. శ్యామసుందర్ రావు, గౌరవ అధ్యక్షులు సుబ్బయ్య చౌదరి తదితరులు శ్రీమతి ధనలక్ష్మికి సభ్యత్వ పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు పరస్పర సహకారం, సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వేదికగా నిలుస్తోందని సంఘం నాయకులు పేర్కొన్నారు. ధనలక్ష్మి చేరికతో అసోసియేషన్‌కు మరింత బలం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా కలాం సేవలు యావత్ దేశానికి స్ఫూర్తి .

--- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .

వనపర్తి పతినిధి జులై 28:భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సంద ర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. సోమవారం మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం వర్దింతి సందర్భంగా ఆయన కలాం సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ కలాం భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని ఆయన గుర్తు చేశారు. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన జీవితం ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.యువత పెద్ద కలలు కనాలని, వాటిని కృషి, పట్టుదలతో సాకారం చేసుకోవాలని డాక్టర్ కలాం అందించిన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు. దేశ రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పురోగతి పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, జూలై - 27 నగరంలో అమృత్ 2.0 పథకం ద్వారా 100 కోట్ల నిధులతో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పురోగతి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో వరద గండం లేకుండా, చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఖానాపురం చెరువు ఎగువనుండి దంసలాపురం చెరువు వరకు ఉన్న అన్ని మునిసిపల్ డ్రైన్ల ద్వారా వచ్చే మురుగు నీరు వరద కాలువ ద్వారా చెరువులను చేరి కలుషితం చేయడంతో ధాంసాలాపురం చెరువులో చేపలు చనిపోతున్నాయి. అన్ని మురుగు నీటి డ్రెయిన్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తో అనుసంధానం చేసి మురుగు నీటి శుద్ధి కేంద్రానికి తరలించి శుద్ధి చేస్తారు. శుద్ధి చేసిన నీరు పునర్వినియోగం చేయగా మిగిలిన నీరు చెరువులోకి చేరుతుంది. గడిచిన సంవత్సరాలలో ఖానాపురం చెరువు అలుగు వరద పోటెత్తగా అనేక డివిజన్లు ముంపుకు గురయ్యాయని మంత్రి అన్నారు. నగరంలో వర్షాల వరద నీటిని తరలించేందుకు 250 కోట్లతో వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. వాకర్స్ కి ఆరోగ్యం మరియు ఆహ్లాదకరంగా ఉండేందుకు రెండు లకారం చెరువుల మధ్యలో నాలా సుందరీకరణ పనులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు ఖమ్మం నగరానికి తాగు నీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి అన్నారు. కృష్ణా నది నీళ్లు సరఫరా కానీ పక్షంలో గోదావరి నీళ్లను నాగార్జున సాగర్ కెనాల్ కు తరలించి తాగునీటి సమస్యను పరిష్కారం చేయనున్నామన్నారు. గోదావరి జలాలు మున్నేరు వరకు తరలించామని తెలిపారు.ఖమ్మం నగరంలో తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. 200 కోట్లతో యూఐడీఎఫ్ పథకం ద్వారా తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా, 25 మిల్లియన్ లీటర్లతాగు నీటి ట్రీట్మెంట్ ప్లాంట్, 24 కొత్త వాటర్ ట్యాంకులు, 100 కిలోమీటర్ల పైపు లైన్లు, 23,000 కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వబడతాయి, 4 జోన్లలో 24 గంటలు తాగునీటి సరఫరా చేయబడుతుందిమరియు పూర్తి ఆటోమేషన్ విధానంలో యూఐడీఎఫ్ పథకం ద్వారా రక్షిత తాగునీరు సరఫరా చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగు నీటి పథకం , అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, ఏఈలు , నవ్యజ్యోతి, దివ్య మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా కలాం సేవలు యావత్ దేశానికి స్ఫూర్తి .

--- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .

వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 28:భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సంద ర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. సోమవారం మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన కలాం సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ కలాం భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని ఆయన గుర్తు చేశారు. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన జీవితం ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.యువత పెద్ద కలలు కనాలని, వాటిని కృషి, పట్టుదలతో సాకారం చేసుకోవాలని డాక్టర్ కలాం అందించిన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు. దేశ రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, జూలై- 27: :ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు.రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కే. సక్కుబాయమ్మ గ్రామ సర్వే నెంబర్ 257/ఏఏ లో ఉన్న 5 ఎకరాల 26 గంటలకు జారీ చేసిన నాలా అనుమతిని రద్దుచేసి ఈ పాస్ పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామ పాలకవర్గ సభ్యులు తమ గ్రామంలో రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న అంబేద్కర్ విగ్రహం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వం స్థలంలో సురక్షితంగా మార్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపీడీవో ఖమ్మం రూరల్ మండలానికి తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పి.డి.ఎస్.యూ. ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు పరుపులు, బెడ్లు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సీహెచ్. రామ్మూర్తి , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ విజేతగా తెలంగాణ జట్టు.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అభినందనలు



ఖమ్మంకెప్టెన్ గా వ్యవహరించిన ఖమ్మం జర్నలిస్ట్ మానుకొండ రవికిరణ్‌కు ప్రశంసలుఖమ్మం:ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లయోలా కాలేజీ మైదానంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల జట్టుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు.ఈ టోర్నీలో తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి అద్భుత ప్రతిభతో విజయాన్ని అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంటీవీ ప్రతినిధి మానుకొండ రవికిరణ్‌ను ఎంపీ ప్రత్యేకంగా ప్రశంసించారు. మన ఖమ్మం జిల్లాకు చెందిన జర్నలిస్ట్ సారథ్యంలో తెలంగాణ జట్టు ఛాంపియన్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు.ఇలాంటి క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందించడంతో పాటు, జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరియు రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేస్తాయని స్పష్టం చేశారు.

## భవిష్యత్తు తరాల మనుగడ కోసం పంట మార్పిడి విధానం తప్పనిసరి.




మహబూబాబాద్ప్రాజెక్టు వైవిధ్యం అమలు, ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.సోమవారం మహబూబాబాద్ పట్టణం ఏటిగడ్డ తండ రైతు వేదికలో విత్తనమేళ ప్రారంభించిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ తో కలిసి జిల్లాలో ప్రాజెక్టు వైవిధ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ కంపెనీల ప్రతినిధులు ఏర్పాటు చేసిన విత్తనాల స్టాల్స్ ను సందర్శించారు, రైతులతో స్వయంగా మాట్లాడి ప్రత్యామ్నాయ ప్రణాళికకు అనుగుణంగా విత్తనాలను (సీడ్స్) ను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సూపర్ ఎల్ నినో ప్రభావం వలన ప్రస్తుత వర్షాలు చాలా తక్కువగా ఉన్నాయని, ఎస్సారెస్పీ, ఇతర నీటి వనరులు కూడా అందుబాటులో లేనందున రైతులు కొంత ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతుందని, ఇట్టి విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ పంట మార్పిడి వైపు అడుగులు వేసి ఆరుతడి పంటలు, కూరగాయల పంటలు సాగు చేస్తే రైతులకు అధిక దిగుబడి లాభాలు కూడా వస్తాయని కోరారు, ప్రతి రైతు తనకు ఉన్న భూమిలో సాధ్యమైనంత వరకు నీటి కుంట (పంట కుంట)ను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నీటి వనరులు అందుబాటులో ఉంటాయని సూచించారు, తాను కూడా తన వ్యవసాయ క్షేత్రంలో పంట కుంట ఏర్పాటు చేసి కూరగాయలు, ఆకుకూరల పంటలను పండిస్తానని, కేవలం సేంద్రీయ ఎరువులతో తన కుటుంబానికి సరిపోయే మాత్రమే వరి వేసుకుంటానని తెలిపారు, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ సేంద్రీయ ఎరువులు పంట మార్పిడి విధానం తదితర వ్యవసాయం కు సంబంధించిన అన్ని అంశాలను తెలియపరచడం జరుగుతుందని ప్రతి ఒక రైతు ప్రభుత్వం సూచించిన పంటలను వేసుకుని అధిక లాభాలు పొందాలని ఆయన కోరారు.

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ

### ప్రస్తుత సూపర్ ఎల్ నినో వాతావరణ నేపథ్యంలో

జిల్లాలో ఆరుతడి పంటలు, కూరగాయల పంటల ప్రోత్సాహం, తక్కువ నీటితో ఎక్కువ సాగు రైతులకు సుస్థిర వ్యవసాయం ఆహార భద్రత, వరి, పత్తి, మిరప, మక్క జొన్న పంటలు కాకుండా తక్కువ నీటి ద్వారా పండే ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేయాలని అందుకోసం జిల్లాలో ప్రాజెక్ట్ వైవిధ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లాలో పంట మార్పిడి విధానం ద్వారా వ్యవసాయ, ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖల ద్వారా గ్రామ గ్రామాన విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించి మండల స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, హార్టికల్చర్ అధికారులు రైతు వేదికలలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రస్తుతం వేయవలసిన పంటల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం సూచించిన ప్రకారం వ్యవసాయ శాఖ అధికారుల నుండి సమాచారం సేకరించి కూరగాయలు,ఆకుకూరలు, ఆరుతడి పంటలు,సాగు చేయాలని కోరారు. అధికంగా వరి పండించడం వలన, అధిక యూరియా వాడకం, కాన్సర్ రావడం, భూసారం కోల్పోవడం, అవసరం కంటే ఎక్కువ మిల్లుల ఏర్పాటు, బీహార్, చత్తీస్గడ్ నుండి హమాలీలను రప్పించుకోవాల్సిన అవసరాలు, రవాణా, నిలువ చేసే గోడౌన్ ల విషయాలలో పలు సమస్యలు ఎదుర్కుంటున్నామని తెలిపారు. పసుపు, వేరు శనగ విస్తీర్ణం తగ్గడం వలన పరిశ్రమలు మూత పడి చాలా మంది ఉపాధి కొల్పయారని తెలిపారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలైన అపరాలు, చిరు ధాన్యాలు, నూనె గింజలు, ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, మునగ, ఉల్లి వంటి పంటలు సాగు చేయడం వలన రైతుకు ఆదాయం తో పాటు పలు పరిశ్రమలు ఏర్పాటు జరిగి ఎంతో మంది ఉపాధి కలిగే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. ప్రతి రైతు మనస్ఫూర్తిగా పంట మార్పిడి విధానం వైపు మొగ్గు చూపాలని భవిష్యత్తు తరాల మనుగడ ఆరోగ్యం కోసం ఇతర పంటలు పెసర్లు, వేరుశనగ, కూరగాయలు, చిరుధాన్యాలు, తదితర పంటల సాగును స్ఫూర్తితో కొనసాగించాలని సూచించారు. విబిజి రామ్ జి పథకం లో 5 ఎకరాల లోపు ఉన్న రైతులు పంట కుంటలు (నీటి కుంటలు) ఏర్పాటు చేసుకోవాలని అలాగే మునగ తోటల పెంపకం కూడా సదరు పథకం ద్వారా నాటు కోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వరి పండించడం ద్వారా ఎక్కువగా ఉపయోగం లేదని మూడు పూటలా భోజనాలు చేస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు, ప్రతి ఊరిలో అన్ని రకాల పంటలు పండించడం ద్వారా గ్రామం సుభిక్షంగా ఉంటుందన్నారు,జిల్లాలోని సుమారు 2 లక్షల పైచిలుకు రైతులు ఉన్నారని డిమాండ్ కనుగుణంగా వారు కూడా సమిష్టి సమన్వయం (సిండికేట్ అయ్యి) డిమాండు ఉన్న పంటలను పండించి అధిక లాభాలు పొందాలని కోరారు, జిల్లాలో సరిపడా విత్తనాలు సిద్ధం చేయడం జరుగుతుందని కొన్ని విత్తనాల కోసం ప్రభుత్వం సబ్సిడీ విధానం కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక రైతు ఈ సబ్సిడీలను వినియోగించుకోవాలని, మార్పు కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు,సమాజం ఆరోగ్యంగా ఉండాలి అంటే రైతు బాధ్యతాయుతంగా ఆరోగ్యకరమైన పంటలు పండించాలని ఆమె కోరారు,అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన రైతులతో ఆరుతడి పంటలు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు,ఈ సమావేశంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, స్థానిక సర్పంచులు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీజేఎంయూ లక్ష్యం -- రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్

అశ్వారావుపేట నియోజకవర్గ సమావేశాన్ని ఆగస్టు 15 లోపు నిర్వహించాలని ఆదేశం




: ఖమ్మంఖమ్మంలోని టీజేఎంయూ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ కమిటీల సమావేశాలను త్వరితగతిన నిర్వహించాలని, ఆయా సమావేశాల్లో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు పదవీ బాధ్యతలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం టీజేఎంయూను ఏర్పాటు చేశామని, ఈ యూనియన్ ఎన్‌యూజే (ఐ) అనుబంధంగా పనిచేస్తోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమిష్టిగా పనిచేసి జిల్లా వ్యాప్తంగా యూనియన్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, జిల్లా కోశాధికారి ఎం.ఎం. కుమార్, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 15 లోపు అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించి, నూతన సభ్యత్వ నమోదు, పదవీ బాధ్యతల అప్పగింత కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అశ్వారావుపేట డివిజన్, మండల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులు, రిపోర్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టీజేఎంయూ సభ్యత్వాన్ని పొందడంతో పాటు, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## కరకగూడెం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన పోడిల శ్రీనివాసరావుకు ఘన సత్కారం



కరకగూడెం :కరకగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) బాధ్యతలు స్వీకరించిన పోడిల శ్రీనివాసరావు ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందిస్తూ మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో చేరేలా కృషి చేయాలని కోరారు. నూతన బాధ్యతల్లో శ్రీనివాసరావు విజయవంతంగా సేవలందించాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు చౌలం కేశవరావు, ఉపాధ్యక్షులు కల్తీ విజయ్, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, బట్టుపల్లి సర్పంచ్ తోలెం రమాదేవి, చిరుమల్ల సర్పంచ్ కొమరం సుగుణ, రేగళ్ల సర్పంచ్ బాడిష పార్వతి, పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్, చొప్పాల సర్పంచ్ తోలెం సావిత్రి, గొల్లగూడెం సర్పంచ్ ఏళ్లబోయిన ముత్తమ్మ, మాజీ ఉపసర్పంచులు కొమరం వెంకటేశ్వర్లు, బాడిష లక్ష్మీనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి..

టీయూడబ్ల్యూజే హెచ్ 143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్



పెద్దపల్లి జూలై 27 :పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టి యు డబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్- 143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50% రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని సావదాణంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని, ఇంకా మిగిలిన ఉన్న జర్నలిస్టుల పట్ల సైతం కలెక్టర్ సానంబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని వందకు వందశాతం అర్హత గల జర్నలిస్టులందరికి అక్కడేషన్ కార్డు ఇచ్చుకునే అవకాశం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, చేగొండ రవి కుమార్ యాదవ్, మాచర్ల వంశీ, తిర్రి సుధాకర్ గౌడ్, సుంకే రాజు, మార్వాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## ఆగస్టు 15 లోపు "జలసిరి" పనులను పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ వి.భుజంగరావు

ఈ నెల 28న మండల స్థాయి సభలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 27 : ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు వీలుగా గ్రామగ్రామాన జలసిరి కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. నిజామాబాదు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి అనంతరం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. ఈ నెల 28న అన్ని మండలాలలో మండల స్థాయి సభలు నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. అదేవిధంగా 29, 30 తేదీలలో గ్రామ పంచాయతీల స్థాయిలో గ్రామ సభలు జరపాలని అన్నారు. ఈ సభలలో ఎల్ నినో ప్రభావం గురించి, జల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా వీబీజీ రామ్-జీ పథకం కింద విరివిగా ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి జాబ్ కార్డు కలిగిన కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఏ.ఈ.ఓ లు, వీ.ఓ లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేస్తూ నిర్ణీత గడువు లోపు జలసిరి కార్యక్రమాలు అమలయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. వాటర్ షెడ్ నిర్మాణాల ద్వారా నీటి సంరక్షణ జరగడంతో పాటు కూలీలకు ఉపాధి కల్పించి పని దినాల లక్ష్యాన్ని సాధించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి రోజు సగటున 60 మందికి పని కల్పించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వీ.ఓ భవన నిర్మాణ పనులను కూడా నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 166 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హరీష్ రావు శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయానికి విరాళం

**ఆలయం అన్నదాన భవనానికి రూ.3 లక్షల విలువైన గ్రానైట్ విరాళం అందించిన హరీష్ రావు**

సిద్దిపేట, జూలై 27సిద్దిపేట పట్టణం 26వ వార్డులోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర దేవాలయం



ప్రాంగణంలో నిర్మిస్తున్న అన్నదాన భవనానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు రూ.3 లక్షల విలువైన గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు.దేవాలయ అభివృద్ధి, అన్నదాన భవనం నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరగా, ఇచ్చిన హామీ మేరకు హరీష్ రావు గ్రానైట్‌ను అందించినట్లు తెలిపారు. ఈ గ్రానైట్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ కౌన్సిలర్ కేమ్మసారం ప్రవీణ్, అనగోని వినోద్ గౌడ్ ఆలయ కమిటీకి అప్పగించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ, సిద్దిపేటలోని దేవాలయాలు, అన్నదాన భవనాల అభివృద్ధికి హరీష్ రావు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కాకుండా ప్రస్తుతం కూడా తన సొంత నిధులతో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. అన్నదాన భవనం ప్రారంభోత్సవానికి హరీష్ రావు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రానైట్ విరాళంగా అందించిన హరీష్ రావుకు ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డు సభ్యులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి.. లేకుంటే ఉద్యమం తీవ్రతరం: బీఆర్ఎస్వీ

సిద్దిపేట, జూలై 27: సిద్దిపేట బీసీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ శ్రీలత నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ విద్యార్థి



విభాగం (బీఆర్ఎస్వీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చి తమ సమస్యలను తెలియజేసినా, ప్రిన్సిపాల్ స్పందించకపోవడం బాధాకరమని నాయకులు



విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సంక్షేమంగా ఉన్న గురుకుల విద్యాసంస్థలను ప్రస్తుత ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. విద్యార్థులను తల్లిదండ్రుల్లా చూసుకోవాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించడం లేదని, దీనికి బాధ్యులైన ప్రిన్సిపాల్ శ్రీలతను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రమోషన్ పొందిన పోలీసు అధికారులను అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్



సిద్దిపేట, జూలై 2 సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదోన్నతి పొందిన పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐలుగా ఈ. సాయిలు, ఎస్. శ్రీనివాస్, వి. మురళి, కె. మల్లేశం, బదిలీపై సిద్దిపేటకు వచ్చిన ఎన్. తిరుమల బాబు పదోన్నతి పొందగా, ఏఎస్ఐల నుంచి ఎస్ఐలుగా జి. రామ్ రెడ్డి, పి. సత్యనారాయణ రెడ్డి పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పదోన్నతులు హోదాతో పాటు బాధ్యతలను కూడా పెంచుతాయని పేర్కొన్నారు. పదోన్నతి పొందిన అధికారులు మరింత ఉత్సాహంతో, ప్రజా సేవే పరమావధిగా విధులు నిర్వర్తించాలని సూచించారు. క్రమశిక్షణ, బాధ్యత, విధుల పట్ల నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ పోలీస్ శాఖలో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పెరిగిన బాధ్యతలకు అనుగుణంగా ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని సీపీ పిలుపునిచ్చారు.రి

# ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి

7వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక నివాళి



ఆమనగల్లు, జూలై 27:భారత రాజకీయ చరిత్రలో విలువల రాజకీయాలకు, పార్లమెంటరీ హుందాతనానికి, రాజ్యాంగ నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన నాయకుల్లో మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. పదవుల కోసం కాదు, ప్రజాస్వామ్య విలువల కోసం రాజకీయాలు చేయాలనే సిద్ధాంతాన్ని జీవితాంతం ఆచరించిన అరుదైన ప్రజానాయకుడు ఆయన. నేడు ఆయన 7వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, అభిమానులు ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు.1942 జనవరి 16న అప్పటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా) మాడ్గుల మండల కేంద్రంలో జన్మించిన జైపాల్ రెడ్డి చిన్ననాటి నుంచే ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందారు. ప్రాథమిక విద్యను మాడ్గుల, దేవరకొండ ప్రాంతాల్లో పూర్తి చేసి, ఉన్నత విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక సమస్యలపై స్పందిస్తూ ప్రజా చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.చిన్నతనంలో పోలియో బారిన పడినప్పటికీ ఆ శారీరక వైకల్యం ఆయన సంకల్పాన్ని ఏ మాత్రం దెబ్బతీయలేదు. అపారమైన ఆత్మవిశ్వాసం, అసాధారణ మేధస్సు, అద్భుతమైన వాగ్ధాటి, రాజ్యాంగంపై లోతైన అవగాహన ఆయనను జాతీయ స్థాయి నాయకుడిగా తీర్చిదిద్దాయి.రాజకీయ జీవితాన్ని యువజన ఉద్యమాల ద్వారా ప్రారంభించిన జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీతో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టారు. అనంతరం కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. గ్రామీణాభివృద్ధి, సాగునీటి సదుపాయాలు, రైతుల సంక్షేమం, తాగునీటి సమస్యలు, విద్యాభివృద్ధి, రహదారుల నిర్మాణం వంటి అంశాలను శాసనసభలో బలంగా వినిపించారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కల్వకుర్తి ప్రాంత ప్రజలతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధం ఇప్పటికీ చిరస్మరణీయం.1975లో దేశంలో



విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన తన అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేశారు. ఆ కాలంలో రాజకీయ పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారు. తరువాత జనతా పార్టీతో కూడా రాజకీయ ప్రయాణం కొనసాగించి, విలువల రాజకీయాల పట్ల తన నిబద్ధతను చాటారు. అనంతరం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు.లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన జైపాల్ రెడ్డి పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాలు నేటికీ రాజకీయ శాస్త్ర విద్యార్థులకు ఆదర్శంగా చెప్పబడుతున్నాయి. ఏ అంశంపైనైనా వాస్తవాధారాలతో, రాజ్యాంగ దృక్పథంతో మాట్లాడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా సమాన గౌరవంతో ఆయన అభిప్రాయాలను ఆలకించేవారు.పార్లమెంటరీ సంప్రదాయాలను పరిరక్షించడంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారు. ఈ పురస్కారం ఆయన మేధస్సుకు, చర్చా నైపుణ్యానికి, ప్రజాస్వామ్య నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.కేంద్ర ప్రభుత్వంలో సమాచార ప్రసార శాఖ, పట్టణాభివృద్ధి శాఖ, పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ, విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక శాఖ వంటి కీలక మంత్రిత్వ శాఖలకు ఆయన నాయకత్వం వహించారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, సమర్థ నిర్ణయాలు, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. పరిపాలనలో నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరిని పాటించిన నాయకుడిగా పేరుపొందారు.పదవులు వచ్చినప్పుడు గర్వపడకుండా, పదవులు లేనప్పుడు నిరాశ చెందకుండా సమానంగా వ్యవహరించడం జైపాల్ రెడ్డి వ్యక్తిత్వంలోని గొప్ప లక్షణం. రాజకీయ ప్రత్యర్థులతో కూడా వ్యక్తిగత స్నేహాన్ని కొనసాగిస్తూ హుందాతనంతో వ్యవహరించేవారు. విమర్శలు చేసినా అవి వ్యక్తులపై కాకుండా విధానాలపై మాత్రమే ఉండేవి. అందుకే అన్ని రాజకీయ పార్టీల నాయకుల గౌరవాన్ని ఆయన సంపాదించారు.తెలంగాణ ప్రాంత అభివృద్ధి, ముఖ్యంగా కల్వకుర్తి పరిసర ప్రాంతాల సమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ రహదారులు, విద్యా సంస్థల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ ప్రాంత ప్రజలు నేటికీ ఆయనను ఆప్యాయంగా స్మరించుకోవడానికి ఇదే కారణం.జైపాల్ రెడ్డి కుటుంబానికి ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సతీమణి గీతా రెడ్డి, జైపాల్ రెడ్డి గారి సోదరుని కుమార్తె కావడం గమనార్హం. ఈ కుటుంబం తెలంగాణ రాజకీయ, సామాజిక చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించింది.రాజకీయాల్లో నేడు విలువలు తగ్గుతున్నాయనే చర్చ జరుగుతున్న సమయంలో జైపాల్ రెడ్డి జీవితం మరింత ప్రాసంగికంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజకీయ నాయకులు ఎలా వ్యవహరించాలో ఆయన



జీవితం స్పష్టమైన సందేశాన్ని అందిస్తోంది. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజ్యాంగ విలువలను కాపాడాలనే ఆయన తపన ప్రతి ప్రజాప్రతినిధికి ఆదర్శం.2019 జూలై 28న ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, ప్రసంగాలు, ప్రజాస్వామ్య నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటికీ సజీవంగానే ఉన్నాయి. రాజకీయాల్లో నిజాయితీ, నిబద్ధత, హుందాతనం, మేధస్సు కలగలిపిన నాయకత్వం ఎలా ఉండాలో ఆయన జీవితం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.జైపాల్ రెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా ఆయనకు లోకల్ గైడ్ దినపత్రిక ఘన నివాళులర్పిస్తోంది. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలిచి, విలువలతో కూడిన రాజకీయాలకు దిక్సూచిగా కొనసాగాలని ఆకాంక్షిద్దాం.ఈ కథనం ఆదివారం ప్రత్యేకం, వర్ధంతి ప్రత్యేకం లేదా ఫుల్ పేజ్ ఫీచర్ రూపంలో ప్రచురించేందుకు అనువుగా రూపొందించబడింది.

## యాకన్న గూడెం డైవర్షన్ బ్రిడ్జిని పరిశీలన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



ములుగు జిల్లావెంకటాపురం )వెంకటాపురం చర్ల ప్రధాన రహదారిలోనే ఏదిర సమీపంలోనే ఏకన్నగూడెం వంతెన బలహీన పడడంతో నిర్మించిన డైవర్షన్ బ్రిడ్జి పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం పరిశీలించారు ఏకన్న గూడెం గ్రామం వద్ద నిర్మించిన డైవర్షన్ బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో నిర్మాణ నాణ్యత ప్రజలకు రాకపోకల సౌకర్యం వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు ప్రజలకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు డ్రైవర్సన్ బ్రిడ్జి పూర్తి అవడంతో ఈ ప్రాంతంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు

## ప్రజావాణిలో 165 దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ.వెంకటా చారి, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, డీఆర్ఓ స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) పూజ, జడ్పీ సీఈఓ సుధీర్, లతో కలిసి ప్రజల నుండి ( 165) ప్రజా ఫిర్యాదు లను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి లో సి ఎం ప్రజావాణికి వచ్చిన ప్రజా వాణి ఫిర్యాదుల రిపోర్ట్ ను జిల్లా కు పంపించారని, జిల్లాకు సంబంధించి వచ్చిన దరకాస్తులను జిల్లా అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వచ్చిన ఫిర్యాదును మీ స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలనీ ఆయన అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ప్రజావాణిలో ఆరోగ్యం, వ్యవసాయం,గిరిజన సంక్షేమం ,గ్రామీణ అభివృద్ధి, గ్రామ పంచాయతి,హౌసింగ్, పెన్షన్, విద్యుత్తు, విద్యా,శిశు సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ,గురుకులాలు తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయన్నారు.

## దేవాదుల ప్రాజెక్టులో పని చేయని మోటార్‌ను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి : అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

**దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : :దేవాదుల ఎత్తిపోతల పథకంలో మరమ్మతులో ఉన్న పని చేయని మోటార్‌ను అత్యంత వేగంగా మరమ్మతులు పూర్తి చేసి తిరిగి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వర్షపాతం పరిస్థితులు, సాగునీటి



అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం వద్దనున్న దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో కొనసాగుతున్న నీటి ఎత్తిపోతల ప్రక్రియ, మోటార్ల పనితీరు, మరమ్మతులో ఉన్న మోటార్ పురోగతి, నీటి సరఫరా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరాలు తెలియజేస్తూ ప్రస్తుతం తొమ్మిది మోటార్లు 24 గంటలపాటు నిరంతరాయంగా నీటిని ఎత్తిపోస్తున్నాయని తెలిపారు. మరమ్మతులో ఉన్న మరో మోటార్‌ను మేఘా సంస్థ సాంకేతిక నిపుణులు పరిశీలిస్తున్నారని, మెకానికల్ సీల్ వద్ద తలెత్తిన లోపాన్ని గుర్తించి మరమ్మతులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెకానికల్ సీల్‌ను పూర్తిగా తెరిచి లోపాన్ని ఖచ్చితంగా గుర్తించి, తలెత్తిన సమస్యను వేగవంతంగా పరిష్కరించి మోటార్‌ను త్వరితగతిన పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులతో పాటు ఏజెన్సీ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. అలాగే రానున్న రోజుల వర్షపాతం, నీటి లభ్యత, తాగునీరు, సాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్, డీఈ శరత్, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలే సాగు చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హేమావతి



సిద్దిపేట, జూలై 27(లోకల్ గైడ్): వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తప్పనిసరిగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి సూచించారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనమేళాను ఆమె ప్రారంభించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సాధారణంగా నమోదవాల్సిన 256 మిల్లీమీటర్ల వర్షపాతానికి బదులుగా కేవలం 176 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైందన్నారు. హుస్నాబాద్, వర్గల్, ములుగు మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.వరి సాగుకు అధికంగా నీరు అవసరమవుతుందని, అదే నీటితో ఆరు నుంచి ఎనిమిది ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని చెప్పారు. ఈ నెల 31 వరకు మొక్కజొన్న, పెసలు, మినుములు, అలసందలు, వేరుశనగ వంటి పంటలు, ఆగస్టు 30 వరకు రాగులు, కందులు, పొద్దుతిరుగుడు, మిల్లెట్స్, కొర్రలు, అరికెలు, ఆముదం తదితర పంటలు విత్తుకోవచ్చని రైతులకు సూచించారు.ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్, అంతరపంటలకు సబ్సిడీ లభిస్తుందని, కూరగాయలు, ఆకుకూరల సాగుకు జిల్లాలో మంచి మార్కెట్ ఉందని తెలిపారు. అలాగే ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మలచుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి పంటకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని, శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ లాభదాయక పంటలు సాగు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, స్థానిక సర్పంచ్ చింతల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.